RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
గురువారం 15 మే 2025
quicktodaynews.com



### బాధిత కుటుంబాలకు
## ఆర్థిక సహాయం అందజేత



**శివ్వంపేట మే 14 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని దొంతి, పాంబండ గ్రామాల్లో మృతి చెందిన కుటుంబాలకు మండల పి ఏ సి ఎస్ చైర్మన్ చింతల వెంకట్ రామ్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. దొంతి గ్రామానికి చెందిన వడ్డ శేఖర్ మరణించగా, ఈ విషయం తెలుసుకున్న పి ఏ సి ఎస్ చైర్మన్ వెంటనే గ్రామానికి వెళ్లి శేఖర్ కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం పాంబండ గ్రామానికి చెందిన తాటికొండ శివమ్మ మృతి విషయం తెలుసుకున్న వెంటనే అక్కడి కుటుంబానికి కూడా ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, సుక్క శీను, భాస్కర్ రెడ్డి, శివుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ బీర్ల శంకర్‌కు జన్మదిన వేడుకలు



**మేడిపల్లి, మే 14 (క్విక్ టుడే న్యూస్):**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బీర్ల శంకర్ జన్మదిన వేడుకలు అయన నివాసంలో పార్టీ శ్రేణులు, నాయకుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బాల్ద వెంకటేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.ద

## ఆర్థిక సహాయం అందజేత



**శివ్వంపేట మే 14 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన వడ్డె శేఖర్ ఇటీవల అకస్మాత్తుగా మరణించారు. ఈ విషాద వార్తను స్థానికులు మాజీ జెడ్పిటిసి ప్రజా సేవాకర్త పబ్బ మహేష్ గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు, ఆయన తక్షణమే తన వ్యక్తిగత నిధుల నుండి ఐదు వేల ఆర్థిక సహాయాన్ని శేఖర్ కుటుంబానికి గ్రామస్తుల చేతుల ద్వారా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ "మహేష్ గుప్తా ఎటువంటి పదవిలో లేకపోయినా, పార్టీలకు అతీతంగా ప్రజలకు సహాయపడుతూ ఉన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో బీదవారికి సాయంగా నిలుస్తున్నారు. ఆపదలో ఉన్నవారికి ఆయన ధైర్యం చెప్పే వ్యక్తి," అని అన్నారు.

# పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా ఎన్ ఎన్ కే దుర్గ

**రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సునీతారావు చేతుల మీదుగా నియామక పత్రం**

**పార్టీ అభివృద్ధి నిరంతరం కృషి చేస్తా..**

**కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి, రాష్ట్ర నాయకత్వానికి నా కృతజ్ఞతలు..**

**పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు ఎన్ ఎన్ కే దుర్గ**

**పీర్జాదిగూడ, మే 14 (క్విక్ టుడే న్యూస్):**

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా ఎన్ ఎన్ కే దుర్గ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు రాజనాల లక్ష్మి ల చేతుల మీదుగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎన్ ఎన్ కే దుర్గ నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధి కోసం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి గడపకు అందే విధంగా నిరంతరం కృషి చేస్తానని, ఎన్ ఎన్ కే దుర్గ తెలిపారు. సుదీర్ఘకాలంగా కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా నియమించిన కాంగ్రెస్ అధిష్టానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్, ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ శాసనసభ్యులు మలిపెద్ది సుధీర్ రెడ్డి, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతా రావు, ఉపాధ్యక్షురాలు నిర్మలారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హర్షవర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్షురాలు రాజనాల లక్ష్మి తదితరులకు ఎన్ ఎన్ కే దుర్గ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



### 30 ఏండ్లుగా ఉన్న రోడ్డును
# కబ్జాకు గురికాకుండా కాపాడండి

**మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**

**మేడిపల్లి, మే 14 (క్విక్ టుడే న్యూస్ ):**



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మేడిపల్లి ఒకటో వార్డు సాయి నగర్ కాలనీలో గత 30 సంవత్సరాల నుండి రోడ్డు ఉంది ఆ రోడ్డు కబ్జాకు గురైతుందని తెలిసి ఆ ప్రాంతానికి పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ ఒకటో వార్డు కంటెస్టెడ్ కార్పోరేటర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎండీ మజార్, మున్సిపల్ కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బర్ల నాగరాజు విచ్చేశారు . అక్కడ జరుగుతున్న కబ్జా గురించి వివరాలు కాలనీవాసులను అడిగి తెలుసుకున్నారు. ఆ రోడ్డులో మున్సిపల్ కార్పొరేషన్ వారు వేసిన డ్రైనేజీ పైపులైను కరెంటు లైన్, వాటర్ లైన్ ఉందని నిత్యం ఆరడుగుల సుమారు 100 కుటుంబాలు ప్రయాణం కొనసాగిస్తారని ఈ రోడ్డును చూసి కాలనీలో అపార్ట్మెంట్లు నిర్మించారని రోడ్డు కబ్జా కు గురి కాకుండా అక్రమంగా రోడ్డుకు అడ్డం గా



నిర్మించిన బేస్మెంట్ మరియు కాంపౌండ్ వాల్ తొలగించి ఇచ్చిన పర్మిషన్ క్యాన్సల్ చేసి కాలనీవాసుల రాకపోవులకు ఇబ్బంది లేకుండా చేసి సాయి నగర్ కాలనీవాసులకు న్యాయం చేయాలని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ త్రిలేశ్వరరావుకి వినతి పత్రం అందజేశారు.

# ప్రభుత్వ మైనార్టీ గురుకుల కళాశాల బదిలీ కొరకు కలెక్టర్‌కు వినతిపత్రం



**నల్లగొండ, మే 14 (క్విక్ టుడే న్యూస్)**

నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని గుర్రంపోడ్ మండలానికి చెందిన పిట్టలగూడ గ్రామంలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ మైనార్టీ గురుకుల కళాశాల, నియోజకవర్గం లో చాలా దూరంగా ఉండటంతో విద్యార్థులకు రాకపోకలలో తీవ్ర అసౌకర్యం కలుగుతోంది. పురాతన భవనం, తక్కువ మౌలిక వసతుల కారణంగా కళాశాలలో అడ్మిషన్లు పడిపోతున్నాయి. ఫలితంగా ప్రభుత్వ నిధుల వృథా జరుగుతున్నది. ఈ సమస్యపై స్పందించిన నల్గొండ-ఖమ్మం-వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, జిల్లా కలెక్టర్ కి ప్రత్యేక లేఖను రాసిన విషయం విదితమే. ఆ లేఖకు అధికారులు సానుకూలంగా స్పందించిన నేపథ్యంలో, బుధవారం నాడు బీసీ సమాజ్ నేతృత్వంలో జిల్లా కలెక్టర్ ని కలిసిన బృందం ప్రత్యక్షంగా వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ



కార్యక్రమం బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ నాయకులు బుడిపాక సత్యనారాయణ, నిమ్మనగోటి సీనయ్య ఉన్నారు. వినతిలో ప్రముఖంగా వివరించిన అంశాలు పిట్టలగూడలోని కళాశాల భవనం చాలా పాతది, విద్యార్థులకు అసౌకర్యంగా ఉంది. రాకపోకలు కష్టంగా ఉండటంతో అడ్మిషన్లు తగ్గిపోతున్నాయి. నాగార్జునసాగర్‌లో ఖాళీగా ఉన్న బీఈడీ కళాశాల భవనంలోకి, మైనార్టీ గురుకుల కళాశాలను బదిలీ చేయాలని విజ్ఞప్తి చెయ్యడం జరిగింది. బదిలీ జరిగితే విద్యార్థులకు సులభమైన రాకపోకలు, నాణ్యమైన మౌలిక వసతులు, అడ్మిషన్లు పెరిగే అవకాశం, పేద మైనార్టీ విద్యార్థులకు ఉన్నత విద్య అందుబాటులోకి రావడం, ప్రభుత్వ వనరుల సమర్థవంతమైన వినియోగం జరుగుతుంది. ఈ విజ్ఞప్తి పై కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. మరియు తగిన పరిశీలన చేసి మైనారిటీ గురుకుల హెచ్.ఓ.డీ కి లేఖ రాస్తామని హామీ ఇచ్చినట్టు సమాచారం. ఇది విద్యా సమానత్వం కోసం బీసీ సమాజ్ ప్రారంభించిన ఉద్యమానికి కీలక ఘట్టం. ప్రతి విద్యార్థికి నాణ్యమైన భవిష్యత్ ఇవ్వాలన్న ఆత్మసంకల్పంతో బీసీ సమాజ్ ముందుంటుంది. అని బీసీ సమాజ్ ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు మరియు రాష్ట్ర కార్యదర్శి బొడ్డుపల్లి చంద్రశేఖర్ అన్నారు.

RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే QUICK TODAY

గురువారం 15 మే 2025 quicktodaynews.com



## గురుపీఠం విగ్రహ ప్రతిష్ట

# ఆహ్వాన పత్రిక అందజేత




**శివ్వంపేట మే 14 (క్విక్ టు డే న్యూస్)**

మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలో నెలకొల్పిన శ్రీ గురు పీఠంలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న దేవాలయాలలో జూన్ 5వ తేదీన శ్రీ దత్తాత్రేయ మహాస్వామి,శ్రీ షిరిడి సాయిబాబా, విగ్రహ ప్రాణప్రతిష్ట కార్యక్రమం జూన్ 5వ తేదీన జరగనున్న విషయం అందరికీ తెలిసిందే. అందుకు సంబంధించి రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది శ్రీగురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ శివకుమార్ గౌడ్, చేతుల మీదుగా ఆహ్వాన పత్రికలు అందజేస్తున్నారు. వి. బలరాం రిటైర్డ్ సెషన్ జడ్జ్ ప్రస్తుతం సీనియర్ హైకోర్టు అడ్వకేట్ కి ఆహ్వాన పత్రికలను అందజేశారు . ప్రతిష్ట మహోత్సవానికి తప్పకుండా హాజరవుతామని తెలిపినట్లు చెప్పారు

# ఘోర రోడ్డు ప్రమాదం

**- ఒకరు మృతి పలువురికి గాయాలు**







**మాడుగులపల్లి, మే 14 (క్విక్ టుడే న్యూస్)**

బుధవారం ఉదయం సుమారు 5గంటల సమయంలో రుద్రారం గ్రామానికి చెందిన గంధం వీరయ్య ట్రాక్టర్ పై అదే గ్రామానికి చెందిన నల్లగంతుల రామయ్య, కుర్ర మాధవ్, కొండ నాగయ్య మరియు కొంతమంది వ్యక్తులు మాడుగులపల్లి మండలం దాచారం చెరువులో చేపలు పట్టడానికి వస్తుండగా అందాజా ఆరున్నర గంటల సమయంలో మాడుగులపల్లి గ్రామ శివారులో భారత్ పెట్రోలియం బంకు వద్దకు వచ్చేసరికి మిర్యాలగూడ వైపు నుండి వస్తున్నటువంటి వాహనం ట్రాక్టర్ ను వెనుక నుండి ఢీ కొట్టగా ట్రాక్టర్ లో ఉన్నటువంటి వ్యక్తులు కింద పడగా, ట్రాక్టర్ డ్రైవర్ మరియు ఓనర్ అయినటువంటి వీరయ్య కు మరియు నల్లగంతుల రామయ్యకు బలమైన గాయాలు కావడంతో వారిని నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా నల్లగంతుల రామయ్య చనిపోయాడు. అతని భార్య అయిన నల్లగంతుల నాగమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు.

## నూతన వస్త్రములు

# పంపిణి చేసిన 'నిశ్చల' సేవ సంస్థ






**మాడుగులపల్లి, మే 14 (క్విక్ టుడే న్యూస్)**

కల్వలపాలెం గ్రామం లో కీ:శే చిట్యాల చార్లెస్-నిలమ్మ జ్ఞాపకార్థంగా నూతనంగా ఏర్పాటు చేసిన నిశ్చల సేవ సంస్థ 212/2025) ఆధ్వర్యం లో బుధవారం కల్వలపాలెం గ్రామం లో 20 మందికి నూతన వస్త్రములు పంపిణి చేయడం జరిగింది. సంస్థ అధ్యక్షులు చిట్యాల బాబు రావు మాట్లాడుతు ఇలాంటి కార్యక్రమాలు ఇంకా చాలా ఏర్పాటు చేస్తాము అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవ.డా.హరిబాబు, చిట్యాల సౌమ్య, చిట్యాల యాకోబు, అబ్రాహాము, బెంజమేన్, గురువయ్య, దాసు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# విలేజ్ పోలీసులు మెరుగైన సేవలు అందించాలి

## - ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్లగొండ, మే 14 (క్విక్ టుడే న్యూస్)**

ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందిస్తూ, సత్వర న్యాయం జరిగేలా గ్రామ పోలీసు అధికారులు పని చేయాలని నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయం నుంచి పోలీసు అధికారులతో బుధవారం నిర్వహించిన జూమ్ మీటింగ్ లో ఆయన మాట్లాడారు. గ్రామ పోలీసు అధికారుల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, ప్రతిరోజు వారికి కేటాయించిన గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమవుతూ, సమస్యల పై అధికారులకు తెలియజేస్తూ, సత్వర పరిష్కార దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రజలకు, పోలీసులకు మధ్య సత్సంబంధాలు ఏర్పాటు ద్వారా నేర నియంత్రణ సాధ్యం అవుతుందని తెలిపారు. ఇందుకుగాను గ్రామాల్లో కి కొత్తగా వచ్చే అనుమానితుల సమాచారం ఎప్పటికప్పుడు సేకరించాలని, అప్పుడే గ్రామాల్లో జరిగే నేరాలు నిరోధించడానికి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలో ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తూ, ప్రజలతో మమేకం అవుతు, ప్రజలకు సైబర్ నేరాలు, బెట్టింగ్, గేమింగ్ యాప్స్ పై కలిగే అనర్ధాలపై గ్రామాలలో దొంగతనాలు, జరగకుండా ప్రజల్లో అవగాహన కల్పించడం, రోడ్డు ప్రమాదాలు, యువత చెడు వ్యసనాలు డ్రగ్స్ కి అలవాటు పడకుండా వాటి ద్వారా జరిగే అనర్థాల పై అవగాహన, నేర నియంత్రణ,ఇతర అంశాల మీద అవగాహన కల్పించినందుకు జిల్లా పోలీసు కార్యాలయంలో ఏడుగురు గ్రామ పోలీస్ అధికారులను అభినందించి రివార్డ్ అందజేశారు.

# నేడు పల్లె సుద్దుల సృష్టికర్త

# జానపద బ్రహ్మ పొలిశెట్టి లింగన్న 13వ వర్ధంతి

**వేములపల్లి, మే 14 (క్విక్ టుడే న్యూస్)**

పల్లె సుద్దుల సృష్టికర్త, జానపద బ్రహ్మ, నిత్య నూతన కవి, సినీ రచయిత, గాయకుడు పొలిశెట్టి లింగన్న 13వ వర్ధంతి 15-05-2025 గురువారం నాడు తెలంగాణ కళా వేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలిశెట్టి లింగన్నను యాదిచేసుకుంటూ కళకు వెల లేదు, కళాకారునికి మరణం లేదు, పోలిశెట్టి లింగన్న 2012 మే 15వ తారీఖు నాడు అనారోగ్యంతో స్వర్గస్తులైనారు. 2025 మే 15 నాడు పొలిశెట్టి లింగన్న 13వ వర్ధంతి సందర్భంగా నల్లగొండ జిల్లా, వేములపల్లి మండలం, సల్కునూరు గ్రామంలోని పొలిశెట్టి నారాయణ-లింగమ్మ దంపతులకు 1970లో పొలిశెట్టి లింగన్న జన్మించారు. పేదరికం కారణంగా 8వ తరగతి వరకు చదివి మధ్యలోనే చదువు నిలిపి వేసిన లింగన్న, చిన్నతనంలోనే తన తల్లి లింగమ్మ తో కలసి వరి కోతలకు, నాట్లకు, కల్పులకు వెళుతూ అక్కడ ఆడవారు పాడే పాటలలో ఉన్నటువంటి మెళకువలను గ్రహించి, పాట పాడటం, పాట రాయడం పట్ల ఇష్టం పెంచుకున్నాడు, పేదరికంలో పుట్టడం వలన చుట్టూ ఉన్న సమాజంలో జరుగుతున్న టువంటి రుగ్మతలపై అవగాహన పెంచుకు న్నాడు, పాటను ఆయుధంగా మలుచుకుని మొదటగా ప్రజానాట్యమండలిలో చేరి ప్రజా పాటలు ఆలకిస్తూ పల్లెసుద్దులు సృష్టించి "పల్లె సుద్దుల సృష్టికర్త" గా పేరు తెచ్చుకున్నాడు, ప్రజానాట్యమండలిలో కొనసాగుతూ "ప్రజల పాటలు" అనే పేరుతో పుస్తకాన్ని ముద్రించారు. మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ చనిపోయిన తర్వాత "రాజీవ్ కి జోహార్లు" పేరుతో పాటలు రాసి ఆ పాటల క్యాసెట్ ను భారతదేశ వ్యాప్తంగా 14 భాషల్లో విడుదల చేశారు. ఈ పాటలతో పొలిశెట్టి లింగన్నకు దేశవ్యాప్తంగా గుర్తింపు వచ్చింది. ఇంకా అనేకమైనటువంటి పాటలు అందులో ముఖ్యంగా మరదలు పిల్లా, బాలమ్మ బాగు న్నావా, బావ నీకు యా




దున్నాడ అంటవా బావా మరదళ్ల మధ్య ఆటపట్టించే పాటలు, అదే విధంగా లవ్ ర్యాప్, గజ్జల గంగూలీ, కోట మైసమ్మ, దండు మైసమ్మ, జానపద గేయాలు, క్యా సెట్ రూపం లో ప్రజలకు చేరువ చేశారు అని అన్నారు. ఈ క్రమంలో వరంగల్ శంకరన్న,సారంగపాణి, అన్న చేత అనేక పాటలు పాడించారు. సారా ఉద్యమంలో మరో దండోర అనే పేరుతో సారాయికి వ్యతిరేకంగా పాటలు రూపొందించారు. పోలీసు అమరవీరులను స్మరిస్తూ శ్రద్ధాంజలి పేరుతో పాటలను రూపొందించి, రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారుల చేత అనేకమైనటువంటి సన్మానాలు, మన్ననలు పొందారు. తెలంగాణ పౌరుషాన్ని చాటుతూ వీరతెలంగాణ, ఎ ం తెలంగాణ, వ చ ే ్ర ం తెలంగాణ, పాటలను రూపొందించి, తెలంగాణ ఉద్యమానికి తన పాటల ద్వారా ప్రాణం పోశారు. స్వర్ణక్క సినిమాలో ఆ నవ్వులే మాయనే స్వర్ణక్క, ఆల్ రౌండర్ సినిమాలో అత్తరు సాయిబు మంచొడమ్మ, పిట్టల దొర సినిమాలో గింత కూరుంటెయ్యమ్మో, 20వ శతాబ్దం సినిమాలో అమ్మను మిం చి దైవమున్నదా, శ్రీ దేవి నర్సింగ్ హోం సినిమాలో ఆనా బేడా చారాణా ఆఠాణా పాటలు రచించి చలనచిత్ర రంగంలో రచయితగా రాణించాడు. అదే విధంగా అప్పటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు మీద జోహార్ ఎన్టీఆర్ అనే పాటని రూపొందించి, అనేకమైనటువంటి ప్రముఖుల చేతుల మీదుగా సన్మానాలు పొందారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు మీద పాటలు రచించి క్యాసెట్ ను రూపొందించటం జరిగింది. పొలిశెట్టి లింగన్న రాష్ట్రవ్యాప్తంగా అనేక మంది కళాకారులను ప్రోత్సహించటం జరిగింది. తెలంగాణ మలిదశ పోరాటంలో పొలిశెట్టి శిష్యులు కాలికి గజ్జలు, భుజాన గొంగడి, సంకన డప్పు వేసుకుని, సాంస్కృతిక ఉద్యమాల ద్వారా నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల చిరకాల ఆకాంక్ష అయిన తెలంగాణ రాష్ట్రం పై సాగుతున్న మహోత్తర పోరాటంలో, కదం కలుపుతూ గొంతెత్తి పోరాట స్వరాల్ని పలికిస్తూ ప్రముఖ పాత్ర పోషించారు. ఎన్నో తెలంగాణ సభలలో అనేక సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలను మేల్కొలిపి, పోరాటాల వైపు కదిలించే దిశగా వందలాది మంది ప్రజా కళాకారులతో మమేకమై, పల్లె పల్లెనా అనేక ఆట పాట, ధూంధాంలు వేలాది మంది ప్రజల్లోకి వెళ్లి విస్తృతంగా ప్రదర్శనల ద్వారా తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర అవగాహన అందిస్తూ, ఆవశ్యకతను వివరిస్తూ, నిత్యం కొనసాగుతున్న తెలంగాణ పోరాట మలుపులోనూ వెన్నుతట్టి, గొంతు కలుపుతూ పొలిశెట్టి లింగన్న శిష్యులు తమ వంతు కర్తవ్యంగా, తమకున్న పరిధిలో తమ శక్తి మేరకు, తెలంగాణ ఉద్యమానికి ఊతంగా ప్రజల పక్షాన ప్రజా కళాకారులుగా, ప్రజా కళలు కళారూపాలను పదును పెడుతూ తెలంగాణ పోరాట సంస్కృతిని ఎత్తి పడుతూ తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారు. ఉవ్వెత్తున ఎగిసిపడే ఉద్యమ సమయంలో 2012 మే 15వ తారీఖున పొలిశెట్టి లింగన్న మరణం వార్త అందరినీ కలచివేసింది. పొలిశెట్టి లింగన్న 13వ వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకాలను మీ ముందు ఉంచుతూ కన్నీటి పర్వమైన కళావేదిక రాష్ట్ర అధ్యక్షులు నకిరేకంటే కిరణ్ కుమార్


# చైనా మ్యాపులో అరుణాచల్

## పలు గ్రామాలకు చైనా పేర్లు

## డ్రాగన్‌కు భారత్ ఘాటు హెచ్చరిక

**న్యూఢిల్లీ, మే14(క్విక్ టుడే న్యూస్)**

అరుణాచల్ ప్రదేశ్ అంశంలో చైనా వ్యవహరిస్తున్న తీరును భారత్ మరోసారి ఖండిరచింది. ఆ రాష్ట్రాన్ని తమ మ్యాప్‌లో చైనా చూపించుకుంటున్నది. ఇక అరుణాచల్‌లోని పేర్లను కూడా చైనా మార్చేసింది. కొత్తగా పేర్లు పెట్టడాన్ని భారత్ తీవ్రంగా వ్యతిరేకించింది. దీనిపై కేంద్ర విదేశాంగ శాఖ స్పందించింది. ఇదో వ్యర్థ ప్రయత్నమని పేర్కొన్నది. అరుణాచల్ ప్రదేశ్ తమ దేశ భూభాగమని ఇండియా వెల్లడిరచింది. దీనిపై వృథా ప్రయాసలు మానాలని హితువు చెప్పింది. అరుణాచల్‌ను జాంగ్‌నాన్‌గా చైనా రిఫర్ చేస్తున్నది. టిబెట్‌కు దక్షిణ భాగంగా తన మ్యాప్‌లో ప్రదర్శిస్తున్నది. డ్రాగన్ చేస్తున్న ఆ ప్రయత్నాలు ఇండియా కొట్టివేసింది. పేర్లు మార్చే ప్రక్రియపై చర్యలు తీసుకోవాలని గతంలో రెండు దేశాల ప్రభుత్వాలు ఆదేశాలు ఇచ్చాయి. భారత్‌లో అరుణాచల్ ప్రదేశ్ భూభాగం అని, ఆ రాష్ట్రాన్ని తమ నుంచి వేరు చేయలేరని విదేశాంగ శాఖ తెలిపింది. చైనా పేర్లను సృష్టిస్తోందని విదేశాంగ శాఖ తన ప్రకటనలో పేర్కొన్నది. ఇండియాలో అరుణాచల్ అంతర్గతమని, విడదీయలేదని విదేశాంగ శాఖ తెలిపింది. గత ఏడాది ఏప్రిల్‌లో రెండు దేశాలు అనేక ప్రాంతాలకు పేర్లు పెట్టాయి. అరుణాచల్ ప్రదేశ్‌లో ఉన్న కొన్ని పట్టణాలక చైనా పేర్లు పెట్టింది. దీనికి బదులుగా టిబెట్‌లో ఉన్న 30 ప్రాంతాలకు ఇండియా పేర్లు పెట్టిన విషయం తెలిసిందే. పేర్లు పెట్టే ప్రక్రియతో చైనా రాజకీయం చేస్తున్నట్లు ఇండియా ఆరోపించింది. అంతర్జాతీయ చట్టాలు, ద్వైపాక్షి ఒప్పందాల ప్రకారం ఆ ప్రక్రియ నిలవదన్నారు.



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

గురువారం 15 మే 2025

quicktodaynews.com



## నీరజ్ చోప్రాకు విశిష్ట గౌరవం

### టెరిటోరియల్ ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్ హోదా




**న్యూఢిల్లీ, మే14(క్విక్ టుడే న్యూస్):**

భారత జావెలిన్ త్రో స్టార్, ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నీరజ్ చోప్రా అరుదైన గౌరవం దక్కింది. భారత ప్రాదేశిక సైన్యం (టెరిటోరియల్ ఆర్మీ) అతడికి గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను ప్రదానం చేసింది. ఈ నియామకం ఏప్రిల్ 16 నుంచి అమల్లోకి వచ్చినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. భారత ప్రభుత్వ అధికారిక పత్రిక అయిన 'ది గెజిట్ ఆఫ్ ఇండియా' ఈ నియామకానికి సంబంధించిన వివరాలను ప్రచురించింది. "టెరిటోరియల్ ఆర్మీ రెగ్యులేషన్స్, 1948లోని పారా–31 ద్వారా సంక్రమించిన అధికారాలను అనుసరించి, రాష్ట్రపతి మాజీ సుబేదార్ మేజర్ నీరజ్ చోప్రా, పీవీఎస్ఎం, పద్మశ్రీ, వీఎస్ఎం (గ్రామం %డ% పోస్ట్ ఆఫీస్ ఖాంద్రా, పానిపట్, హర్యానా) గారికి 2025 ఏప్రిల్ 16 నుంచి ఈ గౌరవ హోదాను ప్రదానం చేస్తున్నారు" అని మిలిటరీ వ్యవహారాల శాఖ జాయింట్ సెక్రటరీ, మేజర్ జనరల్ జీఎస్ చౌధరి పేరిట విడుదలైన ప్రకటనలో స్పష్టం చేశారు.గతంలో పలువురు ప్రముఖ క్రీడాకారులకు కూడా ఇటువంటి గౌరవ హోదాలు లభించాయి. భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్లు మహేంద్ర సింగ్ ధోనీ, కపిల్ దేవ్‌లకు టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ హోదాలు దక్కాయి. అదేవిధంగా, 2008 బీజింగ్ ఒలింపిక్స్ స్వర్ణ పతక విజేత, షూటర్ అభినవ్ బింద్రాకు 2011లో టెరిటోరియల్ ఆర్మీలో గౌరవ లెఫ్టినెంట్ కల్నల్ హోదాను, క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్‌కు 2010లో భారత వైమానిక దళం (%%×ూ%ఖీ%) గ్రూప్ కెప్టెన్ గౌరవ హోదాను ప్రదానం చేశారు.నీరజ్ చోప్రా 2016 ఆగస్టు 26న భారత సైన్యంలో నాయబ్ సుబేదార్ హోదాలో జూనియర్ కమిషన్డ్ ఆఫీసర్ (జేసీఓ)గా చేరారు. జావెలిన్ త్రో క్రీడాంశంలో తన ప్రతిభతో భారత్ కు అంతర్జాతీయంగా గుర్తింపు అందించాడు. టోక్యో ఒలింపిక్స్ లో స్వర్ణంతో చరిత్ర సృష్టించాడు. అతడి సేవలకు గుర్తింపుగా 2018లో అర్జున అవార్డు, 2021లో విశిష్ట సేవా పతకం లభించాయి. అదే సంవత్సరంలో చోప్రా సుబేదార్‌గా పదోన్నతి పొందాడు. 2022లో భారత సాయుధ దళాల అత్యున్నత శాంతి సమయ పతకం అయిన పరమ విశిష్ట సేవా పతకం స్వీకరించిన అనంతరం, రెండేళ్ల తర్వాత సుబేదార్ మేజర్‌గా పదోన్నతి పొందాడు.

## పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్

### స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటన




**న్యూఢిల్లీ, మే14(క్విక్ టుడే న్యూస్):**

:

పాకిస్థాన్‌కు బలూచిస్థాన్ బిగ్ షాక్ ఇచ్చింది. ఓవైపు భారత్‌తో పాక్ యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ.. తాము పాక్ నుంచి విడిపోయి స్వతంత్ర దేశంగా అవతరించామని ప్రకటించుకుంది. తమకు తామే స్వతంత్ర దేశంగా ఏర్పడినట్టు వెల్లడిరచింది. ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన సన్నాహాలు చేస్తున్నామని రాజధాని క్వెట్టాలో కొత్త పార్లమెంట్ భవనం ఫొటోలు జాతీయ చిహ్నం జాతీయ గీతాన్ని సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ చేస్తుంది బలూచిస్థాన్. 70 ఏళ్లుగా బలూచిస్తాన్ ప్రజలను పాక్ అణచివేస్తుందంటూ ప్రధాని మోడీకి, ఐక్యరాజ్యసమితికి బలూచ్ వెల్ఫేర్ అసోసియేషన్ లేఖ రాసింది. తమను స్వతంత్ర దేశంగా గుర్తించాలని అందులో పేర్కొంది. భారత్ సహా ఇతర దేశాలు తమ ఎంబసీలు ఏర్పాటు చేసుకోవాలని కోరింది.

## మసూద్ అజార్‌కు రూ. 14 కోట్ల నష్టపరిహారం

### పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారిక ప్రకటన

**న్యూఢిల్లీ, మే14(క్విక్ టుడే న్యూస్):**



భారత సైన్యం ఆపరేషన్ సింధూర్ లో భాగంగా పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలను టార్గెట్ చేసి విరుచుకుపడింది. ఈ వైమానిక దాడుల్లో అనేక మంది టెర్రరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఇందులో జైషే మహమ్మద్ అధినేత మసూద్ అజార్ ఫ్యామిలీకి చెందిన 14 మంది మృతి చెందడం గమనార్హం. ఈ ఘటనపై పాకిస్తాన్ ప్రభుత్వం స్పందిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందజేస్తామని పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అధికారికంగా ప్రకటన చేశారు. ఈ ప్రకారం, మసూద్ అజార్‌కు రూ. 14 కోట్లు నష్టపరిహారం వచ్చే అవకాశముంది. వైమానిక దాడుల్లో తన సోదరి, ఆమె భర్త, మేనల్లుడు, అతని భార్య, మరదలు, మరో ఐదుగురు చిన్నారులు మృతిచెందినట్లు మసూద్ అజార్ ఓ ప్రకటనలో వెల్లడిరచిన సంగతి తెలిసిందే. మసూద్ అజార్ ఫ్యామిలీలో ప్రస్తుతం అతనొక్కడే బ్రతికి ఉన్నట్లు భావిస్తున్నారు. దీంతో ప్రాణాలు కోల్పోయిన ఆ 14 మందికి అతనే వారసుడు కాబట్టి, పాకిస్థాన్ ప్రభుత్వం ఇచ్చే రూ. 14 కోట్లు అతనికే దక్కుతాయని అంచనా వేస్తున్నారు.

## వైసీపీకి రాజీనామా..

# బీజేపీలోకి జకియా ఖానమ్

### పురందేశ్వరి సమక్షంలో పార్టీలో చేరిక

### బీజేపీకి కులమతాల పట్టింపు లేదన్న పురందేశ్వరి

**విజయవాడ, మే14 (క్విక్ టుడే న్యూస్):**

వైసీపీకి,శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన జకియా ఖానమ్ అనూహ్యంగా బీజేపీలో చేరారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి ఆధ్వర్యంలో ఆమె కాషాయ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన పురంధేశ్వరి.. కీలక కామెంట్స్ చేశారు. బీజేపీ నినాదం సబ్ కే సాత్.. సబ్ కా వికాస్ అని.. పార్టీలో కుల మతాలకు తావు లేదని స్పష్టం చేశారు. ఇది బీజేపీ మూల సిద్ధాంతం అని పేర్కొన్నారు. శాసన మండలి వైస్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసి జకియా ఖానమ్ బీజేపీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. మైనార్టీలకు బీజేపీపై ఉన్న ప్రేమ, విశ్వాసం జకియా ఖానమ్ చేరికతో మరోసారి రుజువైందన్నారు. మైనార్టీలకు బీజేపీలో మంచి స్థానం ఉంటుందని.. జకియా ఖానమ్ కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో ఉంటుందన్నారు. జకియా ఖానమ్‌ను మనస్ఫూర్తిగా బీజేపీలోకి ఆహ్వానిస్తున్నామన్నారు. కులమతాలకు అతీతంగా పేదలకు సంక్షేమ ఫలాలు అందించడమే బీజేపీ లక్ష్యం అన్న పురంధేశ్వరి.. ఆ దిశగానే దేశానికి బీజేపీ సుపరిపాలన అందిస్తోందని చెప్పుకొచ్చారు. బీజేపీ మతతత్వ పార్టీ కాదని జకియా ఖానం చేరిక ద్వారా చెపొచ్చని పురంధేశ్వరి పేర్కొన్నారు. కులమతాలకు తావులేకుండా భారతీయులుగా ముందుకెళ్లాలన్నది బీజేపీ నినాదం.. మూల సిద్ధాంతం అని చెప్పారు. 'జకియా ఖానం భర్త టీడీపీ తరపున పని చేశారు. బీజేపీలోకి జకియా ఖానంను ఆహ్వానిస్తున్నాం. అన్నారు.పాకిస్థాన్ కవ్వింపు చర్యలకు దిగితే భారత్ గట్టిగానే బుద్ధి చెప్పిందన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ దృఢమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. 2014 ముందు కళ్ళు మూసుకునే పరిస్థితి ఉండేదని.. 2014 తరువాత పరిస్థితులు మారాయన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకునే నిర్ణయాలతో ప్రత్యర్థులు హడలిపోయారని చెప్పారు. ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసి దాడులు చేసిన భారత్ సైన్యం సామర్థం అద్భుతం అని పురంధేశ్వరి కొనియాడారు. మన యుద్ధం ఉగ్రవాదులపై అనే సందేశం ప్రధాని ప్రపంచానికి తెలియజేశారన్నారు. పాకిస్థాన్ ఉగ్రవాదులకు తర్ఫీదు ఇస్తుందని.. అందుకే మన యుద్ధం పాకిస్తాన్ పౌరులవిరీద కాకుండా.. ఉగ్రవాదులపై యుద్ధం చేశామన్నారు. బలమైన నాయకత్వం, సత్తా ఉన్న నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని ప్రశంసించారామె. అటువంటి నాయకత్వాన్ని ప్రధాని మోదీ రూపంలో బీజేపీ ఈరోజు దేశానికి అందించిందని పురంధేశ్వరి చెప్పుకొచ్చారు. ఆపరేషన్ సింధూర్‌తో దృఢమైన నిర్ణయం ప్రధాని మోడీ తీసుకున్నారు. బలమైన నాయకత్వం ఉంటే ఎలాంటి పరిణామాలుంటాయో ప్రస్తుత పరిస్థితులను బట్టి తెలుస్తుంది. ఉరి ఘటనలో దేశ సామర్థ్యాన్ని ప్రతిపక్షం కూడా అవహేళన చేసింది. ఉగ్రవాదులకు తర్ఫీదు ఇచ్చే స్థావరాలను మాత్రమే టార్గెట్ చేసాం. ఎల్ఓసీ దాటి చేస్తున్న దాడులను ఉపేక్షించేది లేదంటూ ప్రధాని ప్రకటించారు. న్యూక్లియర్ బాంబు లాంటి బెదిరింపులకు భారతదేశం లొంగదు' అని దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు.






# వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలు

### కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కష్టం

### లాభసాటి వ్యవసాయం కోసం ప్రభుత్వం కృషి

### భారతీయ కిసాన్ మోర్చా సదస్సులో పురంధేశ్వరి

**విజయవాడ, మే14 (క్విక్ టుడే న్యూస్):**

వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని భాజపా ఏపీ అధ్యక్షురాలు పురందేశ్వరి చెప్పారు. కనీస మద్దతు ధరపై చట్టబద్ధత కష్టం అని అన్నారు. ఒకే పంటను వేర్వేరు రాష్ట్రాల్లో వేర్వేరు పరిస్థితుల మధ్య పండిరచడమే దీనికి కారణం అన్నారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు ప్రభుత్వం అనేక చర్యలు చేపట్టిందన్నారు. ప్రపంచంలో 11వ ఆర్థిక శక్తిగా ఉన్న భారత్.. ప్రధాని మోదీ హయాంలో ఐదో స్థానానికి చేరిందని పురందేశ్వరి అన్నారు. భవిష్యత్తులో జపాన్‌ను అధిగమించి మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగనుందని అభిప్రాయపడ్డారు. విజయవాడలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో భారతీయ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర పదాధికారులు, నీటిసంఘాల అధ్యక్షుల సదస్సులో ఆమె మాట్లాడారు. దేశంలో ఇప్పటికీ నూటికి 58 శాతం మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని చెప్పారు. 70 శాతం మంది గ్రావిరీణ ఆర్థిక వ్యవస్థలో ఉన్నారని పేర్కొన్నారు. పర్యావరణ మార్పులు రైతులపై ప్రభావం చూపుతున్నాయని.. వర్షపాతం చూసుకుని అధిక దిగుబడినిచ్చే విత్తనాలు ఎంచుకోవడం ఉత్తమమని వివరించారు. విత్తనాలకు సంబంధించి కేంద్రప్రభుత్వం జీన్ బ్యాంకును ప్రారంభించింది. 100 వెనుకబడిన జిల్లాలపై ప్రత్యేకదృష్టి సారించి వ్యవసాయాన్ని



ప్రోత్సహిస్తోంది. కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రూ.3 లక్షల రుణ పరిమితిని రూ.5 లక్షలకు పెంచాం. స్వామినాథన్ కమిషన్ సిఫార్సులను 2006లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదని పురందేశ్వరి ప్రశ్నించారు.

# గాజాపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

### 48 మంది పౌరుల మృతి, భారీ ప్రాణ నష్టం

**గాజా, మే14(క్విక్ టుడే న్యూస్):**

:



పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులు కొనసాగుతున్నాయి. ఇజ్రాయెల్–హమాస్ మధ్య జరుగుతున్న ఘర్షణలతో గాజా ప్రాంతం మరోసారి దాడులతో దద్దరిల్లుతోంది. ఉత్తర గాజాలోని నివాస ప్రాంతాలపై మంగళవారం రాత్రి ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడులు తీవ్ర విషాదాన్ని మిగిల్చాయి. ఈ దాడుల్లో పెద్ద సంఖ్యలో పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఉత్తర గాజాలోని జబాలియా ప్రాంతంలో ఇళ్లపై వైమానిక దాడులు జరిగాయి. ఈ దుర్ఘటనలో 48 మంది పౌరులు మరణించగా, వారిలో 22 మంది చిన్నారులు ఉన్నారని స్థానిక ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడిరచారు. అనేక నివాస భవనాలు ఈ దాడుల్లో తీవ్రంగా దెబ్బతిన్నాయని తెలిపారు. అమెరికా మధ్యవర్తిత్వంతో జరిగిన ఒప్పందంలో భాగంగా హమాస్ ఒక ఇజ్రాయెల్–అమెరికన్ బందీని విడుదల చేసిన కొద్దిసేపటికే ఈ దాడులు జరగడం గమనార్హం. మరోవైపు, గాజాలో యుద్ధాన్ని ఆపే ప్రసక్తే లేదని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. దీంతో యుద్ధ విరమణ ఒప్పందంపై నెలకొన్న ఆశలు సన్నగిల్లాయి. ఇటీవల ఇజ్రాయెల్‌పై హూతీలు జరిపిన దాడుల పట్ల నెతన్యాహు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. హూతీలను కచ్చితంగా ఎదుర్కొంటామని, గతంలో ఐడీఎఫ్ చేసిన దాడులను వారు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు. ఈసారి దాడులు తీవ్రంగా ఉంటాయని, బాంబుల మోతలతో హోరెత్తిస్తామని ఆయన అన్నారు.

RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

గురువారం 15 మే 2025

quicktodaynews.com



# బీఎస్ఎఫ్ జవాన్ అప్పగింత

**ఇండియన్ ఆర్మీ హుంకారానికి తలొగ్గిన పాక్**

**గొప్ప మనసు చాటుకున్న భారత్..**

**పాక్ రెంజర్‌ను వదిలేసిన ఇండియన్ ఆర్మీ**

**న్యూ ఢిల్లీ, మే14(క్విక్ టుడే న్యూస్)::**



భారత్, పాక్ ల మధ్య కాల్పుల విరమణ అంగీకారం నడుస్తుంది. ఈ క్రమంలో.. భారత్ జవాన్.. పూర్ణమ్ కుమార్ షా.. 2025 ఏప్రిల్ 23న అనుకోకుండా బోర్డర్ దాటడంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ షాను అదుపులోకి తీసుకున్నారు. అప్పటి నుంచి ఇండియన్ ఆర్మీ పాక్ తో చర్చలు జరుపుతుంది.ఈ నేపథ్యంలో.. పాక్ రేంజర్ల అదుపులో ఉన్న %దీరీఖీ% జవాన్ పూర్ణమ్ కుమార్ షాను భారత్ కు అప్పగించారు. బీఎస్ఎఫ్.. జవాన్ పూర్ణమ్ సాహును అటారీ బార్డర్ వద్ద సరిహద్దు దళాలకు పాక్ అప్పగించింది. దీన్ని బీఎస్ఎఫ్ అఫిషియల్ గా తెలిపింది. బీఎస్ఎఫ్ 182 క బెటాలియన్ కు చెందిన పూర్ణమ్.. పంజాబ్ లోని ఫిరోజ్ పూర్ సెక్టార్ లో.. విధులు నిర్వర్తిస్తున్నారు.ఆయన ఏప్రిల్ 23న సరిహద్దు వద్ద కొంత మంది రైతులతో కలిసి గస్తీ కాస్తుండగా.. అస్వస్థతకు గురయ్యాడు. వెంటనే చెట్టు కన్పించడంతో.. అక్కడ విశ్రాంతి తీసుకున్నాడు. అది పాక్ భూభాగంలో ఉన్న విషయం గుర్తించలేకపోయాడు. దీంతో పాక్ రేంజర్స్ పూర్ణమ్ ను కస్టడీలోకి తీసుకున్నాయి.ఈ క్రమంలో జవాన్ విడుదల కోసం.. రెండు దేశాల మధ్య భద్రత దళాలు చర్చలు జరిపాయి. ఈ క్రమంలో ప్రెగ్నెంట్ అయిన జవాన్ భార్య..కేంద్రాన్ని తన భర్తను విడిపించాలని అభ్యర్థించింది. ఈ క్రమంలో ఇండియన్ ఆర్మీ పలు పర్యాయాలు పాక్ తో సంప్రదింపులు జరిపింది. ఈ నేపథ్యంలో దిగొచ్చిన పాక్.. పూర్ణమ్ ను విడుదల చేసింది. ప్రస్తుతం పూర్ణమ్ షాను అప్పగించడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే.. ప్రస్తుతం మనదేశ జవాన్ కు ఇండియన్ ఆర్మీ వెంటనే సీక్రెట్ ప్రదేశంలో తీసుకెళ్లి పలు మెడికల్ టెస్టులు చేయిస్తుందని తెలుస్తోంది.గతంలో భారత వైమానిక దళం వింగ్ కమాండర్ అభినందన్ వర్థమాన్ భారత్ బార్డర్ దాటి పాక్ భూభాగంలోకి విమానం లాండ్ చేశాడు. దీంతో పాక్ రేంజర్ లు..అభినందన్ వర్థమాన్ ను అదుపులోకి తీసుకున్నారు. అప్పుడు కూడా ఇండియా.. దాయాదితో చర్చలు జరిపింది. 10 రోజుల తర్వాత వింగ్ కమాండర్ అభినందన్ వర్తమాన్ ను పాక్ విడుదల చేసింది. ఆయనకు నిర్వహించిన టెస్టులే ఇప్పుడు బీఎస్ఎఫ్ జవాన్ కు కూడా నిర్వహిస్తారు.ముఖ్యంగా బీఎస్ఎఫ్ జవాన్ శరీరంలో ఏదైన బగ్ లేదా మరేదైన గూఢాచార్య పరికరాలు, చిప్ లు అతని శరీరంలో అమర్చారా..? అన్నదానిపై ఇండియన్ ఆర్మీ మెడికల్ అధికారులు నిర్వహిస్తారు. కొన్నిరోజుల పాటు.. బీఎస్ఎఫ్ జవాన్ ను సీక్రెట్ గా అబ్జర్వేషన్ లో ఉంచి, అతని కదలికల్ని ప్రత్యేకంగా అబ్జర్వ్ చేస్తారు. అప్పటి వరకు ఆయనను ఇతరులతో మాట్లాడటానికి కూడా అధికారులు అనుమతించరు. ముఖ్యంగా పాక్ అదుపులోకి తీసుకున్న తర్వాత జరిగిన పరిణామాలు.. మొదలైన విషయాలపై ఇండియన్ ఆర్మీ అధికారులు జవాన్ తో లోతుగా విచారించనున్నారు. ఆయన చెప్పే విషయాలు, బాడీ మూవ్ మెంట్ అన్నింటిని కూడా సిబ్బంది పరిగణలోకి తీసుకుంటారు. కొన్ని సీక్రెట్ టెస్టుల్ని నిర్వహించి.. అతని శరీరం అంతా స్కాన్ చేసి.. ఆ తర్వాత మాత్రమే మరల అతనిని విధుల్లోకి తీసుకుంటారని తెలుస్తోంది. మరోవైపు ఇండియా,పాక్ ల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కొనసాగుతుంది. అయిన కూడా ఈ వివాదం మాత్రం ప్రస్తుతం నివురుగప్పిన నిప్పులా ఉందని చెప్పుకొవచ్చు. ఇప్పటికే భారత్ ప్రధాని మోదీ.. ఇక మీద పాక్ నుంచి ఏచిన్న దాడి జరిగిన పాక్ పైయుద్ధం ప్రకటించి నామరూపాల్లేకుండా చేస్తామన్నారు. పాక్ తమను పదే పదే అణుదాడులతో భయపెట్టాలని చూస్తుందన్నారు.తమ వద్ద ఉన్న అణుబాంబులు దీపావళి కోసం దాచుకొలేదని మోదీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. పరిధి దాటితో పరిస్థితులు ఘోరంగా ఉంటాయని హెచ్చరించారు. ఇప్పటికే ప్రధాని మోదీ.. త్రివిధ దళాలకు ఫ్రీహ్యాండ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఇండియా, పాక్ ల మధ్య సీజ్ ఫైర్ వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. పాక్ దేశానికి చెందిన ఒక రెంజర్.. బార్డర్ దాటి మన దేశం భూభాగంలోకి ప్రవేశించాడు. ముహమ్మద్ అల్లాష్ మన భూభాగంలోకి అక్రమంగా ప్రవేశించాడు.వెంటనే అతడ్ని ఇండియన్ ఆర్మీ అరెస్ట్ చేసింది. మరొవైపు గతంలో మన దేశానికి చెందిన బీఎస్ఎఫ్ జవాన్ పూర్ణమ్ కుమార్ షా.. పాక్ భూభాగంలోకి అనుకొకుండా వెళ్లాడు. దీంతో ఇరు దేశాల మధ్య చర్చలు జరిగాయి. ఈ క్రమంలో మనం పాక్ రెంజర్ ను, పాక్ మన బీఎస్ఎఫ్ జవాన్ ను వదిలిపెట్టాయి.ముఖ్యంగా దౌత్యంతో ఈ సమస్య పరిష్కారం అయ్యింది. ఈ మేరకు పాక్ ఆర్మీ అధికారులు ఒక ప్రకటన కూడా విడుదల చేశారు. రెండు దేశాల మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్నప్పటికీ, ఈ మార్పిడి దౌత్య సంబంధాలలో సానుకూల మార్పును సూచిస్తుందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నేరుగా విద్యార్థుల బ్యాంక్ ఖాతాల్లోకి కాస్మోటిక్ ఛార్జీలు !

**తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం**



**హైదరాబాద్, మే14 (క్విక్ టుడే న్యూస్):**

తెలంగాణలోని వివిధ సోషల్ వెల్ఫేర్, మైనారిటీ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్, రెసిడెన్షియల్ వసతి గృహాలలో మెరుగైన సేవలు అందించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సీఎస్ కె రామకృష్ణారావు ఆదేశించారు. సీఎం రేవంత్ రెడ్డి దేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు మంగళవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్రంలోని ప్రభుత్వ సాంఘిక, గిరిజన, మైనారిటీ వసతి గృహాల నిర్వహణపై ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ వసతి గృహాలలో నాణ్యమైన భోజనం, చక్కటి మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారని, ఆ మేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని సిఎస్ సూచించారు. విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు ( చెల్లింపులను నేరుగా విద్యార్థుల బ్యాంక్ అకౌంట్ లోకి జమ చేసేందుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలన్నారు. అదేవిధంగా డెబిట్ కార్డు తరహాలో ఒక స్మార్ట్ కార్డును అందించడం వల్ల విద్యార్థులకు బ్యాంకింగ్ సేవలపై అవగాహన ఏర్పడుతుందని సిఎస్ పేర్కొన్నారు. విద్యార్థులు వారికి కావాల్సిన సబ్బులు, కాస్మోటిక్ వస్తువులు కొనుగోలు చేసుకోవడానికి మహిళా సంఘాలు నిర్వహిస్తున్న మొబైల్ విక్రయకేంద్రాలతో సమన్వయం చేసుకోవాలని పేర్కొన్నారు. రాబోయే విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రభుత్వ వసతి గృహాలకు సరిపడ నాణ్యమైన సరుకులు, విద్యార్థుల టెక్స్ బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, బెడ్ షీట్లు, కార్పేట్స్, స్కూల్ బ్యాగ్స్ తదితర సామగ్రి సమకూర్చుకునేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, సరుకుల క్వాలిటీ విషయంలో రాజీపడొద్దని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని, ఆ మేరకు అధికారులు తగు ప్రతిపాదనలు సిద్ధం చేసుకోవాలని సిఎస్ రామకృష్ణారావు సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ డెవలప్‌మెంట్ ముఖ్యకార్యదర్శి ఎన్ శ్రీధర్, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ విద్యాసంస్థల కార్యదర్శి ఎ వర్షిణి, సెర్ఫ్ సీఈఓ దివ్య, బీసీ వెల్ఫేర్ సెక్రటరీ ఈ శ్రీధర్ పాల్గొన్నారు.

# నేటి నుంచి కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు..

**12 ఏళ్ల తరువాత జరుతున్న పుష్కరాలు**

**పుష్కరాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**రూ.25 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం**

**హారతి కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్**

**సరస్వతి పుష్కరాలకు ఆర్టీసీ సన్నద్ధం**

**హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులు**



**కాళేశ్వరం, మే14 (క్విక్ టుడే న్యూస్):**

జయశంకర్ భూపాలపల్లి కాళేశ్వరంలో నేటి నుంచి ఈ నెల 26వ తేదీ వరకు సరస్వతి నది పుష్కరాలు జరగనున్నాయి. 12 ఏళ్లకోసారి నిర్వహించే ఈ పుష్కరాలు ఈ ఏడాది నేటి నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పుష్కరాల కు తెలంగాణతో పాటు ఏపీ, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి కూడా ఆ భక్తులు అధిక సంఖ్యలో తరలివస్తారు..ప్రధానంగా ఈ కాళేశ్వరం వద్ద త్రివేణి సంగమం సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని నమ్ముతారు. దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరాలు జరిగే ఏకైక పుణ్యక్షేత్రం కాళేశ్వరం కూడా కావడం అత్యంత విశేషం సంతరించుకున్నది. ఇక ఈ ఏడాది 2025 తెలంగాణలోని కాళేశ్వరం సరస్వతి పుష్కరాలు మే 15వ తేదీ నుంచి 26వ తేదీ వరకు అంటే 12 రోజుల పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ప్రధానంగా ఈ పుష్కరాలు గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంఘమం అయిన కాళేశ్వరం వద్ద జరుగుతుంది. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ఈ పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ, రోడ్డు విస్తరణ అన్ని సౌకర్యాలు చేపట్టింది. ప్రధానంగా ఈ పుష్కరాలకు తెలంగాణ ప్రభుత్వం రూ.25 కోట్లు మంజూరు చేసింది.ఇక్కడ భక్తులు పుష్కర సమయంలో ప్రత్యేక పూజలు అమ్మవారికి నిర్వహిస్తారు. పుణ్యస్నానాలు చేసి హోమం వంటివి నిర్వహిస్తారు. సరస్వతి నదిలో స్నానం చేయటం వల్ల పాపములు నశించిపోతాయని నేను విశ్వసిస్తారు. ఈ నేపథ్యంలో ఎక్కువ శాతం మంది భక్తులు దేశం నలుమూలల నుంచి కూడా వచ్చే అవకాశం ఉంది. ప్రధానంగా దక్షిణ భారతదేశంలో సరస్వతి పుష్కరం ఇది ఒకటే కాబట్టి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. పుష్కరాల కోసం పోలీసుల పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసారు..మొత్తం 3 షిఫ్టుల్లో సుమారు 3500 మంది పోలీసుల విధులు నిర్వహిస్తారు పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేయాలని తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే అధికారులకు ఆదేశాలు జారీ చేసింది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో మే 15 నుంచి మే 26 వరకు సరస్వతి పుష్కరాలు జరుగనున్నాయి. మే 15 ఉదయం 5 గంటల 44 నిముషాలకు సరస్వతీ పుష్కరాలను శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఘనంగా ప్రారంభిస్తారు. ఇదే రోజు సాయంత్రం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా కాళేశ్వరం చేరుకుంటారు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. పుష్కరస్నానం ఆచరించిన తర్వాత కాళేశ్వరం ఆలయాన్ని దర్శించుకుంటారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహావిష్కరణ, గోదావరి హారతి కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. సరస్వతి పుష్కరాలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం హైదరాబాద్ నుంచి కాళేశ్వరానికి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలనియాజమాన్యం నిర్ణయించింది. ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ సహా నగరంలో పలు ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు అందుబాటులో ఉంటాయి. 40 మంది కలిసి పుష్కరాలకు వెళ్లాలని అనుకుంటే వారికోం ప్రత్యేక బస్సులు పంపేలా ఏర్పాట్లు చేశామన్నారు.పన్నెండేళ్లకోసారి జరిగే పవిత్రమైన పుష్కరాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్టం కలగకుండా సురక్షితంగా వారంతా పుష్కర స్నానం ఆచరించేలా టీజీఎస్ఆర్టీసీ అన్ని ఏర్పాట్లను పూర్తిచేసింది. గ్రేటర్ హైదరాబాద్ జోన్ టీజీఎస్ ఆర్టీసీ యాజమాన్యం ఈ నెల 14 బుధవారం నుంచి 24వరకు ప్రత్యేక బస్సులను నడపనుందిభక్తుల రద్దీకి అనుగుణంగా ఈ బస్సులు ప్రధాన పుష్కర ఘాట్లకు అందు బాటులో ఉండేలా ప్రణాళిక రూపొందించారుగ్రేటర్ హైదరాబాద్ జోన్ పరిధిలోని వివిధ ప్రాంతాలైన జేబీఎస్, ఎంజీబీఎస్, ఉప్పల్, కూకట్ పల్లి, జీడిమెట్ల, మేడ్చల్ నుంచి మెట్రో డీలక్స్ బస్సులు నడుపనున్నారు. వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా.. ఒకే కాలనీలో 40 మంది ప్రయాణికులు ఉంటే ఆ కాలనీకే బస్సు పంపించే ఏర్పాట్లు చేశారు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ అధికారులు. ఇలాంటి ప్రత్యేక బస్సుల కోసం 9676671533, 9959226154, 9959226160 నంబర్లు సంప్రదించండి.తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి 790 ప్రత్యేక బస్సులు ఈ పుష్కరాలను వెళ్లనున్నాయి.

# పేదల జీవితాలతో ఎందుకీ చెలగాటం?

**రాహుల్‌జీ.. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి సిగ్గుందా?**

**మిస్ వరల్డ్ పోటీదారుల కోసం మూర?పు చర్య**

**నిరుపేదల గుడిసెలు, షాపులు కూల్చివేయడం ఏంటి?**

**బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు**

**మీకు బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా?**

**రూ.200 కోట్లకు పైగా ప్రజాధనం వృథాగా ఖర్చు**

**కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు**

**హైదరాబాద్, మే14 (క్విక్ టుడే న్యూస్):**



మిస్ వరల్డ్ కంటెస్టెంట్స్ వరంగల్, ములుగు జిల్లాల పర్యటనకు రానున్నారని తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన చర్యలు ప్రజాగ్రహానికి గురిచేస్తున్నాయి. ప్రతిపక్ష బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుల్డోజర్ కంపెనీలతో రహస్య ఒప్పందం ఉందా? అని రాహుల్ గాంధీని ఎక్స్ వేదికగా ప్రశ్నించారు. రోజువారీ కూలి పనులు చేసుకుని జీవించే నిరుపేద ప్రజల ఇండ్లతో పాటు వారి జీవనోపాధిని నాశనం చేయడానికి నిరంతర ప్రయత్నం చేయడానికి కారణం ఏంటి ? వరంగల్‌లో కూల్చివేతలు ఎందుకు జరుగుతున్నాయని రాహుల్‌ను కేటీఆర్ ప్రశ్నించారు. ఈరోజు (మే 14న) మిస్ వరల్డ్ పోటీదారులు సందర్శించే మార్గాన్ని 'అందం'గా చేయడానికి అని ప్రజలకు చెబుతున్నారు. అలాంటి చర్యలు చేస్తున్న మీ కాంగ్రెస్ నేతలు మీది ప్రజా పాలన అని, ప్రజా ప్రభుత్వం అని చెప్పుకోవడానికి సిగ్గుపడాలంటూ ఘాటుగా స్పందించారు. రాజభవనాలలో విలాసవంతమైన విందులు, మరోవైపు 200 కోట్ల రూపాయలకు పైగా ప్రజా ధనాన్ని వృథా ఖర్చు చేశారు. బుల్డోజర్లతో పేదల ఇండ్లు కూల్చివేస్తున్నారు. పేదల జీవితాలను బుల్డోజర్ల కింద ఎందుకు నలిపేయాల్సి వచ్చింది?. మీ సిగ్గులేని కాంగ్రెస్ ప్రభుత్వం మేం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. కేటీఆర్ షేర్ చేసిన వీడియోలో ఏముందంటే.. రోడ్డు పక్కన ఉన్న పేదల గుడిసెలు, వారి చిన్న చిన్న షాపులను సిబ్బంది తొలగిస్తున్నారు. మిస్ వరల్డ్ కాంపిటీషన్ లో పాల్గొనే అందెగత్తెలు నేడు వరంగల్ జిల్లాకు రానున్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వెయ్యి స్తంభాల గుడి, రామప్ప టెంపుల్ లాంటి ప్రముఖ కట్టడాలను వారు సందర్శించనున్నారు. దాంతో తమ లాంటి పేదలకు నష్టం కలిగించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. వారెవరో విదేశాల నుంచి అందగత్తెలు వస్తే మాకు అన్యాయం ఎందుకు చేస్తున్నారు. మా పొట్ట ఎందుకు కొడుతున్నారు. కాంగ్రెస్ కు ఓట్లు వేసింది మేమా, లేక మిస్ వరల్డ్ అందెగత్తెలు వచ్చి ఓట్లు వేశారా అని కొందరు పేదలు రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# కల్నల్ సోఫియాపై అనుచిత వ్యాఖ్యలు

**మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రిపై కేసుకు హైకోర్టు ఆదేశం**

**భోపాల్, మే14 (క్విక్ టుడే న్యూస్):**

కల్నల్ సోఫియా ఖురేషిపై మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన అవమానకర, మతపరమైన, లైంగిక వ్యాఖ్యలపై ఆ రాష్ట్ర హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ అంశాన్ని సుమోటోగా స్వీకరించింది. మంత్రి విజయ్ షాపై కేసు నమోదు చేయాలని రాష్ట్ర పోలీస్ చీఫ్‌ను ఆదేశించింది. లేకుంటే దీనిని కోర్టు ధిక్కరణగా భావిస్తామని తెలిపింది. పహల్గామ్ ఉగ్ర దాడికి ప్రతీకరంగా భారత్ సైన్యం చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై కల్నల్ సోఫియా ఖురేషి, వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీతో కలిసి విరీడియాకు బ్రీఫింగ్ ఇచ్చారు. పాకిస్థాన్‌పై భారత్ చేపట్టిన సైనిక చర్యల గురించి వివరించారు. కాగా, మధ్యప్రదేశ్ గిరిజన వ్యవహారాల మంత్రి విజయ్ షా, మంగళవారం మోవ్‌లో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో మాట్లాడారు. ఈ సందర్భంగా కల్నల్ సోఫియా ఖురేషి నుద్దేశించి వ్యాఖ్యలు చేశారు. 'వారు హిందువుల బట్టలు విప్పి చంపారు. వారి సోదరిని మోదీ పంపారు. మేం వారి బట్టలు విప్పలేకపోయాం. కాబట్టి వారి మతానికి చెందిన ఒక కుమార్తెను పంపాం. మా సంఘంలోని సోదరీమణులను విరీరు వితంవులు చేశారు. కాబట్టి విరీ సంఘంలోని ఒక సోదరి మిమ్మల్ని వివస్త్రను చేస్తుంది. ప్రతీకారం తీర్చుకోవడానికి విరీ మతం కుమార్తెలను పాకిస్థాన్‌పైకి పంపవచ్చని మోదీ నిరూపించారని అన్నారు. మరోవైపు





మధ్యప్రదేశ్ బీజేపీ మంత్రి విజయ్ షా చేసిన ఈ వ్యాఖ్యలపై మజీ సైనిక అధికారులతోపాటు– ప్రతిపక్ష పార్టీలు మండిపడ్డాయి. ఆయనను మంత్రి పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే డిమాండ్ చేశారు. అయితే తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని విజయ్ షా తెలిపారు. ఎవరైనా తప్పుగా భావిస్తే ఒకసారి కాదు పదిసార్లు క్షమాపణ చెబుతానని అన్నారు.